క్లుప్తంగా

ఏఎంసీ చైర్మన్‌కు సన్మానం



సత్తెనపల్లి: సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన పెండెం బాబూరావును సత్తెనపల్లి తాలూకా ఎన్జీఓస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెండెం మణిరావు, కార్యవర్గ సభ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి, అభినందనలు తెలిపారు. పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రెటరీ కె.నరసింహారావు, ట్రెజరర్ కోటేశ్వ రావు, అంబేద్కర్, వంశీ మోహన్‌కృష్ణ, వీఆర్వో సంఘ అధ్యక్షుడు వెస్లీ, ఇబ్రహీం, పెండెం, చం ద్రకాంత్, మాటేటి రవి, మాలే మరియదాసు, శ్రీనివాసరెడ్డి, తదితరులు ఉన్నారు.

ఘనంగా శ్రీకపోతేశ్వర స్వామి కల్యాణం




నకరికల్లు: మండలంలోని చేజర్ల గ్రామంలో ఉన్న శ్రీగంగా భ్రమరాంబ పార్వతీ సమేత శ్రీకపోతేశ్వరస్వామి వారి కల్యాణ వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కపోతేశ్వరశాస్త్రి, అర్చకస్వామి కొండకావూరి వెంకట్రామయ్యశర్మ ఆధ్వర్యంలో వేడుకలను శాస్త్రోక్తంగా ప్రారంభించారు. శుక్రవారం సుప్రభాత సేవ, మేలుకొలుపుతో ప్రారంభించి స్వామివారిని, అమ్మవారిని వధువరులుగా తీర్చిదిద్దారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కదిలిన ప్రభ



సత్తెనపల్లి: మహా శివరాత్రి పర్వదినాన్ని పుర స్కరించుకొని భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వ హిస్తున్నారు. పట్టణంలోని అచ్చంపేట రోడ్‌లో గల శ్రీ దుర్గా అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం సువాసినిలచే సామూహిక కుంకు మార్చన నిర్వహించారు. శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నసంతర్పణ చేపట్టను న్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకొని పట్టణంలోని వడ్డవల్లి పోలేరమ్మ గుడి దగ్గర నుంచి రెండు విద్యుత్ ప్రభలు ముస్తాబై కోటప్పకొండకు శుక్రవారం రాత్రి పయనమయ్యాయి.

అకట్టుకుంటున్న విద్యుత్ అలంకరణ



అమరావతి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన అమరావ తిలో శ్రీ బాలచాముండికా సమేత అమరేశ్వర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల సంద ర్భంగా అమరేశ్వ రాలయాన్ని ప్రత్యేకంగా విద్యుద్దీపాలతో అలంకరించారు. అమరేశ్వ రాలయ రాజగోపురంపై ఏర్పాటు చేసిన పార్వతీ పరమేశ్వరుల ప్రతిమ భక్తులను విశేషంగా అకట్టుకుంది.

ఆలయాల్లో మహా శివరాత్రి వేడుకలు

అచ్చంపేట: మహా శివరాత్రి పర్వదినాన్ని పుర స్కరించుకుని విఘ్నేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నపూర్ణా సమేత కాశీవిశ్వేశ్వ రస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. చండీ పారాయణ, రుద్రహోమం చేపట్టనున్నట్లు వెల్లడించారు. భక్తులు స్వామిని దర్శించుకొని, తీర్థప్రసాదాలు స్వీకరించాలని పూజారి అనిల్ శాస్త్రి తెలిపారు. స్థానిక హరిహర క్షేత్రంలో గం గా భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, గో పూజలు నిర్వహించనున్నట్లు క్షేత్ర అధ్యక్షుడు చలువాది అప్పారావు తెలిపారు.

శిక్షణ కార్యక్రమం రేపు

క్రోసూరు: మండల వైఎస్సార్ సీపీ కార్యాల యంలో ఆదివారం మండల గృహసారథులకు శిక్షణ కార్యక్రమం జరుగుతుందని శుక్రవారం ఆ పార్టీ కన్వీనర్ వెలది అప్పారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, పెదకూరపాడు నియోజ కవర్గ ఇన్‌చార్జి పైలా స్వామినాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సచివాలయాల వారీగా శిక్షణ కార్య క్రమం జరుగుతుందని తెలిపారు. వలంటీర్లు, సచివాలయాల కన్వీనర్లు, పార్టీనాయకులు, కార్యకర్తలు తప్పక పాల్గొన్నాలని కోరారు.

ముందుచూపుతో ముందుకు..

- సురక్షితం, సుఖవంతం నినాదాన్ని ఆకళింపు చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్లు
- దశాబ్దాలుగా సురక్షితంగా గమ్యస్థానాలకు ప్రయాణికులు
- ప్రమాదానికి చోటివ్వకుండా.. ఏకాగ్రత, నిబద్ధతో డ్రైవింగ్..
- సత్తెనపల్లి ఆర్టీసీ డిపోలో ముగ్గురు ఉత్తమ డ్రైవర్లు ఎంపిక



ఉత్తమ డ్రైవర్‌గా ఎంపికై సత్కారం పొందుతున్న డ్రైవర్ కిషోర్‌బాబు

సత్తెనపల్లి: 'డ్రైవరన్నా..జర భద్రం' ఇదీ ఏపీఎస్ ఆర్టీసీ బస్సులో డ్రైవర్ సీటు పక్కగా టాప్‌పై ఉండే నినాదం. 'ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం' బస్సు వెనుక మనకు నిత్యం కనిపించే మరో నినాదం ఇది. ఈ రెండింటినీ చూస్తే.. ఆ డ్రైవరన్న జర భద్రంగుంటేనే.. ప్రయాణికులు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకుంటారు. ఎన్ని ప్రైవేట్ ట్రావెల్స్ వచ్చినా.. ఆర్టీసీ బస్సులపై పూర్తిస్థాయి విశ్వాసం ప్రజల్లో ఉందంటే.. జర భద్రంగుండే.. డ్రైవర్ల నిబద్ధత, ఏకాగ్రత చోదనే కారణం. రెండు, మూడు దశాబ్దాలకు పైగా చిన్న ప్రమాదానికి కూడా చోటివ్వకుండా.. ప్రయాణికులను సురక్షితం గా గమ్యస్థానాలకు చేర్చిన డ్రైవర్ రాముళ్లు ఆర్టీసీలో చాలా మంది ఉన్నారు. ప్రయాణికుల భద్రతే తమ బాధ్యతగా విధి నిర్వహణ చేస్తున్న చోదకులకు ఏపీ ఆర్టీసీ కూడా అంతే గుర్తింపునిస్తోం ది. ఉత్తమ పని తీరుకుగాను సత్తెనపల్లి ఆర్టీసీ డిపోకు చెందిన డ్రైవర్లు గొట్టిముక్కల కిషోర్ బాబు, బలిజేపల్లి ప్రకాశరావు, షేక్ జానులు ఉత్తమ చోదకులుగా ఉన్నతాధికారులు ఎంపిక చేశారు. రహదారి భద్రత వారోత్సవాల ముగింపు సభలో పురస్కారాల అందించి, సత్కరించారు. రోడ్డు నిబంధనలపై పూర్తి అవగాహనతో పాటు వాహనాన్ని నడిపేటప్పుడు ముందు చూపు ఉండా లని, అప్పుడే ప్రమాదాలు జరగకుండా చూసుకో గలమని ఈ చోదకులు చెబుతున్నారు. వీరికి పురస్కారాలు కొత్తేమి కాదు. విధి నిర్వహణలో అప్రమత్తంగా వాహనం నడపడాన్ని ప్రతి రోజు కొత్తగానే భావిస్తారు. మిగతా చోదకులకు స్ఫూర్తిగా నిలుస్తూ అధికారుల ప్రశంసలు అందు కుంటున్నారు. డ్రైవింగ్ లో తీసుకుంటున్న జాగ్ర త్తలు వారి మాటల్లోనే...

12సార్లు పురస్కారం అందుకున్నా



డ్రైవర్‌గా 1990లో ఆర్టీసీలో విధుల్లో చేరా. సంస్థలో ఉత్తమ డ్రైవర్‌గా గుర్తింపు పొందాలని లక్ష్యం పెట్టు కున్నా. అప్పటి నుంచి ఇప్పటి వరకు నా సర్వీ సులో ఒక్క ప్రమాదం కూడా జరగకుండా చూసు కున్నా. బస్సులో ఉండే ప్రయాణికులను దృష్టిలో పెట్టుకొని అప్రమత్తంగా డ్రైవింగ్ చేస్తూ ప్రమాద రహిత డ్రైవర్‌గా గుర్తింపు పొందగలిగా. డ్యూటీ ఎక్కే ముందు ఇంటి వద్ద సమస్యలు ఎన్ని ఉన్నా ఇంటి వద్దే వదిలేస్తా. ఎక్కువ విశ్రాంతి తీసుకో వడం ద్వారా ఏకాగ్రత కోల్పోకుండా జాగ్రత్తగా డ్రైవింగ్ చేయడమే దీనికి ప్రధాన కారణం. ఆర్టీసీ అధికారుల నుంచి జిల్లా, డిపో స్థాయిల్లో కలిపి 12సార్లు పురస్కారాలు అందుకున్నా.

– గొట్టిముక్కల కిషోర్ బాబు, ఆర్టీసీ డ్రైవర్, సత్తెనపల్లి

ఏకాగ్రతతో డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలు ఉండవు



ఏకాగ్రతతో డ్రైవింగ్ చేస్తే ఎటువంటి ప్రమాదాలకు ఆస్కారం ఉండదు. కూడళ్లు దాటేటప్పుడు డ్రైవర్ మరింత అప్రమత్తంగా ఉం డాలి. ఏ రూట్లో బస్సు నడిపినా ఎక్కడెక్కడ కూడళ్లు ఉన్నాయనేది ముందుగా తెలిసి ఉండాలి. కూడలి సమీపిస్తుంది అనే విషయం కొంత దూరా నికి ముందే మెదడులోకి రావాలి. దగ్గరకు వచ్చేసరికి వాహనం డ్రైవర్ ఆధీనంలో ఉండాలి. తద్వారా ప్రమాదాలు జరగకుండా చూసుకో గలం. నేను 1998లో ఆర్టీసీ డ్రైవర్‌గా విధుల్లో చేరా. నా 25 ఏళ్ల సర్వీసులో ప్రమాదాలకు ఆస్కారం లేకుం డా జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ ఇప్పటి వరకు అధికా రుల నుంచి ఐదు పురస్కారాలు అందుకున్నా.

– బలిజేపల్లి ప్రకాశరావు, ఆర్టీసీ డ్రైవర్, నందిగామ

ఎదుటి వాహనాలను గమనించాలి



ఏ డ్రైవర్‌కైనా ముందు చూపు చాలా ముఖ్యం. విధి నిర్వహణలో ఎదురుగా వచ్చే వాహనాలను గమనించడంతో పాటు మరింత అప్రమత్తంగా ఉండాలి. ఏ రోడ్లో ఎంత వేగంతో నడపాలనే దానిపై అవగాహన ఉండాలి. స్పీడ్ బ్రేకర్లు ఎక్కడెక్కడ ఉన్నా నేది ముందుగా గమనించు కొని జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలి. డ్యూటీ ఎక్కే ముందు తగిన విశ్రాంతిని తీసు కోవడం చాలా ముఖ్యం. ఇవన్నీ పాటించడం వల్ల నా సర్వీసులో ప్రమాదాలకు ఆస్కారం లేకుండా వచ్చా. 1998లో బస్సు డ్రైవర్ గా విధుల్లో చేరా. ప్రమాద రహిత ఉత్తమ డ్రైవర్‌గా అధికారుల నుంచి పురస్కారం అందుకున్నా.

– షేక్ జాను, ఆర్టీసీ డ్రైవర్, అమరావతి

నాణ్యతా ప్రమాణాలతో నిర్మాణాలు జరగాలి

పంచాయతీరాజ్ ఎస్ఈ బ్రహ్మయ్య

సత్తెనపల్లి: నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలని పంచాయతీరాజ్ ఎస్ఈ జి.బ్రహ్మయ్య స్పష్టం చేశారు. పట్టణంలోని మాచర్ల రోడ్డులో నిర్మిస్తున్న షాదీఖానాను శుక్రవారం ఆయన పరిశీలించారు. అధికారులకు పలు సూచ నలు చేశారు. అలాగే సత్తెనపల్లి మండలం రెం టపాళ్ల ఎస్సీ కాలనీలో జిల్లా మైనింగ్ ఫండ్ రూ.50 లక్షలతో జరుగుతున్న కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగుర్ మీరాన్, కో–ఆప్షన్ మెంబర్ షేక్ మౌలాలి (సహరా), వైఎస్సార్ సీపీ నాయకుడు కొర్లకుంట వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ డీఈ ఈఎస్.శేఖర్ బాబు, ఏఈ శివయ్య, తదితరులు ఉన్నారు.



షాదీఖానా పనులు పరిశీలించిన ఎస్ఈ బ్రహ్మయ్య, అధికారులు

రోటరీ క్లబ్ సహకారం అభినందనీయం

సత్తెనపల్లి: రోటరీ క్లబ్ సహకారం అభినందనీ యమని కంకణాలపల్లి విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ రుద్రపాటి చెన్నమ్మ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్ కన్జ్యూమర్ రైట్స్ ప్రొటె క్షన్ ఫోరం సత్తెనపల్లి డివిజన్ సంయుక్త ఆధ్వ ర్యంలో శుక్రవారం స్థానిక వావిలాల్ నగర్‌లో 30 మంది పేదలకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చెన్నమ్మ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా చేస్తున్న కార్యక్రమాలు ప్రజలకు ఉప యోగకరంగా ఉన్నాయన్నారు. క్లబ్ జిల్లా సమ న్వయకర్త బెల్లంకొండ నాగసాయి ప్రసాద్, రోటరీ క్లబ్ అధ్యక్షుడు పాయసం మహేష్ బాబు, ట్రెజరర్ స్వామినాథన్ బాలసుబ్రమణ్యం, డైరె క్టర్లు సరికొండ రమాదేవి, మాతంగి సాంబశివ రావు, తుమ్మల వెంకటేష్, మాతంగి రాహుల్ గౌతమ్, మాతంగి జగన్, యానిమల్ హస్బెం డరీ అసిస్టెంట్ మధిర పూజిత తదితరులు ఉన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న చెన్నమ్మ, రోటరీ బాధ్యులు

మితిమీరిన వేగం.. తప్పిన ప్రమాదం

సత్తెనపల్లి: పట్టణంలోని ప్రధాని రహదారిలో రెండు వరుస ఘటనల్లో పెను ప్రమాదం శుక్రవారం తప్పిం ది. గుంటూరు –మాచర్ల ప్రధాన మార్గంలో రహదారి నిర్మాణం చేపట్టడంతో వాహనాలు రాకపోకలు పరు గులు పెడుతున్నాయి. ఈ క్రమంలో నరసరావుపేట రోడ్‌లోని చెక్‌పోస్ట్ వద్ద, మరోచోట రెండు ఘటనల్లో మితిమీరిన వేగంతో ప్రయాణించడం వల్ల ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రాణా పాయం లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. పట్టణ పోలీ సులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఏరియా వైద్యశాలకు తరలించారు.



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

ఇక భూ సమస్యలకు చెక్

నకరికల్లు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న జగనన్న శాశ్వత భూహక్కు – భూ రక్ష పథకం రైతుల భూములకు రక్షగా నిలుస్తుందని తహసీల్దార్ ఎస్.సురేష్ తెలిపారు. మండలం లోని త్రిపురాపురం గ్రామంలో వ్యవసాయ భూముల హద్దు హద్దురాళ్ల ఏర్పాటును శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జగనన్న శాశ్వత భూహక్కు – భూరక్ష పథ కంలో భాగంగా నర్సింగపాడు, త్రిపురాపురం గ్రామాల్లో రీ సర్వే పనులు పూర్తయ్యాయన్నారు. రైతుల సమక్షంలో సరిహద్దురాళ్లు పాతిస్తున్నట్లు తెలిపారు. భూ యజమానులకు భవిష్యత్తులో ఎలాంటి సమస్య ఉండదని అన్నారు. ఇన్‌చార్జి ఆర్ఐ పురుషోత్తం, వీఆర్వో ముప్పాళ్ల ప్రభాస్, సిబ్బంది పాల్గొన్నారు.



త్రిపురాపురంలో హద్దురాళ్లు పరిశీలిస్తున్న తహసీల్దారు

టీబీ రోగులకు పౌష్టికాహారం పంపిణీ

నకరికల్లు: టీబీ రోగులకు నిక్షయమిత్ర ఫుడ్‌బా స్కెట్స్‌ను ఆరు నెలలపాటు ప్రభుత్వం ఉచితం గా అందిస్తుందని స్థానిక ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి వి.శ్రీనునాయక్ తెలిపారు. స్థానిక పీహెచ్‌సీ పరిధిలోని టీబీ రోగులకు తహసీల్దార్ ఎస్.సురేష్, ఎంపీడీఓ బండి శ్రీనివాసరెడ్డిల నిక్ష యమిత్ర ఫుడ్ బాస్కెట్స్‌ను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ వ్యాధిని సమూలంగా అరికట్టేందుకు ప్రభుత్వం అన్నివిధాల చర్యలు తీసుకుంటుం దని అన్నారు. ఉచితంగా వ్యాధినివారణ మం దులు పంపిణీ చేయడంతో పాటు బలవర్ధకమైన ఆహారం ఉచితంగా అందిస్తుందన్నారు. డాక్టర్ బి.నాగమణి, సీహెచ్ఓ కె.మల్లయ్య, సూపర్‌వై జర్‌లు, ల్యాబ్ టెక్నీషియన్‌లు, సిబ్బంది పాల్గొ న్నారు.



పౌష్టికాహారం అందజేస్తున్న తహసీల్దారు, వైద్యులు

ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు



సత్తెనపల్లి: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకుని రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాం బాబు శుక్రవారం శుభా కాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ త్రికోటే శ్వర స్వామి అనుగ్రహం పొంది ఆయురా రోగ్యాలు, అష్టైశ్వర్యాలతో హాయిగా జీవిం చాలన్నారు.

28లోపు వివరాలు అందించాలి

సత్తెనపల్లి: పెన్షనర్లు ప్రతి ఒక్కరూ ఈకేవైసీ వివరాలు ఈ నెల 28 లోగా విధిగా అందచే యాలని ఏపీ పెన్షనర్స్ అసోసియేషన్ సత్తె నపల్లి యూనిట్ అధ్యక్షుడు బొడ్డు రామా రావు శుక్రవారం కోరారు. కొంతమంది పెన్షనర్లు తమ మొబైల్ ఫోన్ ద్వారా, ఇంట ర్నెట్ సెంటర్లలో పూర్తి చేస్తున్నారన్నారు. పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్స్‌కు కూడా తెలి యజేసి బాధ్యతగా నిర్వర్తించగలరన్నారు. ఆయనతో పాటు సెక్రటరీ రొంపిచర్ల పురు షోత్తం ఉన్నారు.

అల్పాహారం వితరణ

సత్తెనపల్లి: మండలంలోని గుడిపూడి గ్రామా నికి చెందిన మాలె కల్యాణ్, ఏనోష్‌ల జ్ఞాప కార్థం వారి తల్లిదండ్రులు మాలే పద్మారావు, సునీత శుక్రవారం పట్టణంలోని పరివర్తన చెవిటి, మూగ, మానసిక దివ్యాం గుల ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు, మోల్లమాంబ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు శుక్రవారం అల్పాహారం పంపిణీ చేశారు. నీలం జోసఫ్, సుహాసిని, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్, అంబేడ్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్య క్షుడు జిల్లెళ్ల పాల్ రాజ్, జెట్టి శేఖర్ తదితరు లున్నారు.

అడిగొప్పలలో పారిశుద్ధ్య పనులు

దుర్గి: మండల పరిధిలోని అడిగొప్పల గ్రామంలో శుక్రవారం పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికులు సైడ్ డ్రెయిన్లలో పూడికతీత చేపట్టారు. గడప గడ పకు కార్యక్రమంలో భాగంగా గుర్తించిన ఈ సమస్యను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. వడ్డెర బజారు కొత్త సచివాలయం బిల్డింగ్ వరకు.. పూడిక తీసి, దుర్గి వైపు గల ఈద్గా వరకు ఆర్ అండ్ బీ మెయిన్ రోడ్డు మార్జిన్, బుష్ క్లీయరెన్సు, రోడ్డు లెఫ్ట్ వైపున ఫుట్ ఎక్స్‌టెన్షన్‌ను చేశారు. పారిశుద్ధ్య కార్యక్రమంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

రెండు ఆలయాల్లో చోరీ

రొంపిచర్ల: మండలంలో అలవాల, అచ్చయ్యపాలెం గ్రామాల మధ్యగల ముత్యుంజయపురం వద్ద గల ప్రసన్నాంజనేయస్వామి, షిర్డీ సాయిబాబా ఆలయాలలో దొంగతనం జరిగిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చిం ది. గురువారం అర్ధరాత్రి ఈ సంఘటన జరిగింది. ఈ సంఘటనలో సుమారు రూ.2.35 లక్షల రూపాయల విలువైన వస్తువులు అపహరణకు గురైనట్లు ఆల యాల కమిటీ సభ్యులు తెలిపారు. ఆయా గ్రామాల మధ్య గల రెండు ఆల యాలల్లో గుర్తు తెలియని వ్యక్తులు ఈ సంఘటనకు పాల్పడినట్లు వారు తెలి పారు. పొలాలకు వెళ్లిన రైతులు ఆయా ఆలయాలలో చోరీ జరిగిన సంఘటన గుర్తించి ఆయా గ్రామస్తులకు సమాచారం తెలిపారు. విషయం తెలుసుకున్న ఆయా గ్రామస్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు వద్దకు వచ్చారు. శ్రీ ప్రస న్నాంజనేయ స్వామి ఆలయంలో సీసీ కెమెరాలు, మైక్‌సెట్, గ్యాస్ పొయ్యి, సిలిండర్లు చోరీకి గురైనాయి. అదే విధంగా శ్రీ షిర్డీసాయిబాబా ఆలయంలో హుండీని పగులగొట్టి అందులో రూ.30,000 రూపాయలు నగదు అపహ రణకు గురైనట్లు ఆలయాల కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సంఘటనలో ఆయా గ్రామాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ మేరకు రొంపిచర్ల పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రతే లక్ష్యం

సత్తెనపల్లి: గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రతే లక్ష్యం గా పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ చొరవతో ప్రారంభించినదే మిషన్ శోభకృత్ అని ఎంపీడీఓ జీవీ సత్యనారాయణ తెలిపారు. మిషన్ శోభకృత్ పై సత్తెనపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల, గ్రామస్థాయి అధికారు లకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఎంపీడీవో సత్యనారాయణ మిషన్ శోభకృ త్‌లో ప్రారంభం నుంచి చివరి వరకు చేపట్టాల్సిన మొత్తం చర్యల గురించి అవగాహన కల్పించారు. వివిధ గ్రామాల్లో సేకరించిన వ్యర్థాలను మండ లం, అక్కడి నుంచి జిల్లాకు ఎలా తరలించాలి అనే దాని మీద ప్రణాళికను వివరించారు. ఉగాది నాటికి మిషన్ శోభకృత్ కార్యక్రమాన్ని పూర్తి చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. తహసీ ల్దార్ కె.నగేష్, ఎంఈఓ ఎ.శ్రీనివాసరావు, డాక్టర్ ఉడతా శ్రీలక్ష్మీ కవిత, ఉద్యాన శాఖ అధికారిణి సీహెచ్ జనని, హౌసింగ్ ఏఈ సుబ్బారావు, మం డల పరిషత్ ఈఓపీఆర్డీ దయాసాగర్, వివిధ పాఠ శాలలు, కళాశాలల ప్రిన్సిపల్స్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ సత్యనారాయణ

ఘనంగా అమరేశ్వరుని బ్రహ్మోత్సవాలు

అమరావతి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన అమరావ తిలో శ్రీబాలచాముండికా సమేత అమరేశ్వర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల భాగంగా గురువారం రాత్రి శాస్త్రోక్తంగా అమరేశ్వరుని ధ్వజా రోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో స్వామి వారి కల్యాణానికి ముక్కోటి దేవత లను ఆహ్వానించే ప్రక్రియ లో భాగంగా ధ్వజప టాన్ని ఆవిష్కరించి, ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే శుక్రవారం ఉదయం స్వామి వారికి నిత్యహోమం నిర్వహించి బలిహరణా కార్య క్రమాన్ని పూర్తిచేశారు. సాయంత్రం పెండ్లికుమారు డైన అమరేశ్వరుడు పల్లకివాహనంలో, పెండ్లి కుమార్తెయిన బాలచాముండేశ్వరీదేవి పులివాహనం పై అత్యంత వైభవోపేతంగా పురవీధుల్లో ఊరేగిం చారు. ఈఓ సునీల్‌కుమార్ మాట్లాడుతూ శివరాత్రి పర్వదినాన భక్తులకు దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా ప్రసాదాన్ని, తాగునీటి అందిస్తామని ఆలయ తెలియజేశారు. భక్తులకు అందించే లడ్డూ ప్రసాదం 50వేల లడ్డూలను తయారు చేయించి అం దుబాటులో ఉంచుతామన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం మహా శివరాత్రి పర్వదినాన ఉదయం 4 గంటల నుంచి స్వామి వారికి అభిషే కాలు నిర్వహించనున్నట్లు ఈవో సునీల్‌కుమార్ తెలిపారు. రాత్రి 9 గంటలకు లింగోద్భవ కాలాన మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలను నిర్వహిస్తారన్నారు. రాత్రి ఎదుర్కోలు ఉత్సవం, స్వామివారి కల్యాణం నిర్వహించనున్నట్లు తెలి పారు.



అమరేశ్వరాలయంలో ధ్వజారోహణ

ప్రభుత్వ భూమిని తీసుకోవద్దు

సత్తెనపల్లి: దళిత సామాజిక వర్గానికి చెందిన రైతులు సాగు చేసుకుంటున్నా భూమిని తీసుకో వద్దని జై భీమ్ భారత్ పార్టీ సత్తెనపల్లి నియోజ కవర్గ కన్వీనర్ జొన్నలగడ్డ విజయ్ కుమార్, కేవీపీ ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంజిమాల రవిబాబు కోరారు. శుక్రవారం తహసీల్దార్ నగేష్‌కు బాధితులతో కలసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలంలోని రెంటపాళ్ల గ్రామానికి చెందిన భీమాల రాజా రత్నం క్రోసూరు రోడ్డు సమాధుల పక్కన 1.97 ఎకరాల ప్రభుత్వ భూమిని 40 సంవత్సరాల క్రితం నుంచి సాగుచేసుకుంటున్నట్లు చెప్పారు. రాజారత్నం మరణించడం తో ఆయన కుమా రులైన భీమాల దానియేలు, వెంకటప్పయ్య, కోటయ్య, కోడలు రాజేశ్వరీ 50 సెంట్లు చొప్పున సాగు చేసుకుంటూన్నారని తెలిపారు. ఈ భూమిని తక్షణమే ఖాళీ చేయాలని నోటీసులు పం పారు. న్యాయవాది బాదినీడి శ్రీనివాస్ యాదవ్, నాయకులు మాతంగి సుధాకర్‌రావు, మాలపాటి దేవ రాజ్, జడ కమల కుమార్, భీమాల వెంకట ప్పయ్య, కోటయ్య, కోటేశ్వరరావు, రాజేశ్వరి పాల్గొన్నారు.



తహసీల్దారుకు వినతి పత్రం అందిస్తున్న నాయకులు

చల్లగుండ్లలో డాక్టర్ 'వైఎస్సార్ పొలం బడి'

నకరికల్లు: వరిపంటకు అవసరమైన సూటిఎరువు లైన నత్రజని, భాస్వరం, పొటాష్‌లను వినియోగిస్తే అధికదిగుబడులు సాధించవచ్చని పిడుగురాళ్ల సహాయ వ్యవసాయ సంచాలకులు బి. శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. మండలంలోని చల్లగుండ్ల గ్రామంలో శుక్రవారం పొలంబడి కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిలో జింక్‌లోపం కన్పిస్తుందని నివారణకు చిలేటెడ్ జింక్‌ను వారంరోజుల వ్యవ ధిలో పైపాటుగా రెండుసార్లు పిచికారీ చేయాలని సూచించారు. రబీలో పంటనమోదు చేసుకున్న రైతులు ఈ–కేవైసి నమోదు చేసుకోవాలని సూచిం చారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కె.దేవదాసు, గ్రామ వ్యవసాయ సహాయకులు కె.దిలీప్‌కుమార్, కె.రవిబాబు, రైతులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు

పెట్రోల్ బంకుల్లో ఆకస్మిక తనిఖీలు

నకరికల్లు: నిబంధనలకు అనుగుణంగా పెట్రోల్‌బం కుల నిర్వహణ ఉండాలని తహసీల్దార్ ఎస్.సురేష్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లోని పెట్రోల్ బంకులను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాకు రిజిస్టర్లు, మౌలిక వసతులు, రికార్డులు పరిశీ లించారు. అనంతరం మాట్లాడుతూ మండలం పరి ధిలో ఆరు ఫిల్లింగ్ స్టేషన్‌లు ఉన్నాయన్నారు. పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఆకస్మిక తనిఖీలు చేశామన్నారు. ఫారం–బీ లైసెన్స్‌లు, రిజిస్టర్‌లలో నమోదైన స్టాకు, గ్రౌండ్‌లో నిల్వ ఉన్న స్టాకు తేడాలను తనిఖీచేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఆర్ఐ చింతా పురుషోత్తం, వీఆర్వో ప్రభాస్, సిబ్బంది పాల్గొన్నారు.



గుండ్లపల్లిలోని పెట్రోల్ బంకులో తనిఖీచేస్తున్న తహసీల్దారు ఎస్.సురేష్

లంకెలకూరపాడులో ఫ్యామిలీ ఫిజీషియన్

లంకెలకూరపాడు(ముప్పాళ్ళ): మండలంలోని లం కెలకూరపాడు గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్ర మంలో పీహెచ్‌సీ వైద్యులు పి.రమాదేవి, ఎన్. సూర్యప్రకాశరావు పాల్గొని 75 మందికి వైద్య సేవలందించారు. అవసరమైన వారికి రక్త పరీ క్షలు నిర్వహించి, మందులను అందించారు. మధ్యాహ్నం నుంచి మంచంపై ఉన్న రోగులకు వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పీటర్‌డానియేన్, హెచ్‌వీ భవా నికుమారి, ఎంఎల్‌హెచ్‌పీ మనుతేజ, రవితేజ, ఏఎన్ఎం ఖాశిం బీ, సౌజన్య, ఆశ , అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



వైద్యసేవలందిస్తున్న డాక్టర్ రమాదేవి